వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 72
పేజీలు : 08 | వెల: రూ.5/-
మంగళవారం
డిసెంబర్ 03, 2024
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net

## ఘనంగా అర్బన్ డే వేడుకలు



ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకొని అర్బన్ డే వేడుకల్లో భాగంగా మంగళవారం సాయంత్రం జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడేలతో కలసి నగర మేయర్ గుండు సుధారాణి జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు.

– వరంగల్ వాయిస్, వరంగల్



# వర్షార్పణం..

వివరాలు2లో..

- రైతును నిండా ముంచిన అకాల వర్షం
- ఐకేపీ కేంద్రంలోనూ రక్షణ కరువు
- సెంటర్ లోనే తడిచి ముద్దయిన ధాన్యం
- కొనేవారు లేక ఆగమాగం
- గన్నీ బ్యాగులూ అంతంతమాత్రమే





గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో రైతన్నలు ఆగమవుతున్నారు. చేతికందివచ్చిన ధాన్యం వర్షార్పణం అయింది. సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో ఐకేపీ సెంటర్లలో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది. నీటి ప్రవాహానికి ధాన్యం కొట్టుకుపోయింది. మరి కొన్ని ప్రాంతాల్లో కోత దశకు వచ్చిన వరి పంట భారీ వర్షానికి నేలకొరిగింది. రాత్రి వేళ ఒక్కసారిగా ఉరుములతో కూడిన వర్షం పడడంతో రైతులు పంటను రక్షించుకునేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అయితే ఐకేపీ కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యానికి కూడా రక్షణ లేకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గన్నీ బ్యాగుల కొరతతో ధాన్యాన్ని కుప్పగా పోయాల్సి వచ్చిందని, అకాల వర్షంతో ధాన్యం కొట్టుకు పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనితోపాటు వేలఎకరాల్లో పండించిన మిర్చి, పత్తి, మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం జరిగింది.

- వరంగల్ వాయిస్, పరకాల



# రోడ్డు వేశారు



దుర్గాదేవి కాలనీలో...
## దుర్గంధం

- రోడ్డు వెంటే చెత్తా, చెదారం
- కందకాలు తీశారు..కాలువలు మరిచారు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు
- పట్టించుకోని బల్దియా అధికారులు

వరంగల్ మహా నగరపాలక సంస్థ పరిధి దినదినాభివృద్ధి చెందుతోంది. నగర జనాభా సైతం అదే విధంగా పెరుగుతోంది. అందుకు తగ్గట్టుగానే కొత్త కొత్త కాలనీలు పుట్టుకొస్తున్నాయి. అయితే నగరం విస్తరిస్తున్నా ఆయా ప్రాంతాలు మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదు. విలీన గ్రామాలే కాదు..నగరం నడిబొడ్డున ఉన్న ప్రాంతాలు కూడా అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉంటున్నాయి. ఇందుకు హంటర్ రోడ్డులోని దుర్గా దేవి కాలనీ ప్రత్యక్ష సాక్షంగా నిలుస్తోంది. ఇక్కడ అభివృద్ధి పడకేసింది. కాలనీలోకి వచ్చేవారికి రోడ్డు పక్కనున్న చెత్తా చెదారం, మురుగు కాలువలు లేని ప్రాంతాలు స్వాగతం పలుకుతున్నాయి. మురుగు కాలవల కోసం తీసి పనులు చేయకుండానే వదిలేసిన కందకాలు అటుగా వచ్చే వారి వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టాలంటూ స్థానికులు పలుమార్లు స్థానిక కార్పొరేటర్ తో పాటు బల్దియా అధికారులకు విన్నవించుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బల్దియా పాలకవర్గం, అధికారులు స్పందించి దుర్గాదేవి కాలనీ అభివృద్ధికి బాటలు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

-వరంగల్ వాయిస్, వరంగల్

- దుర్గాదేవి కాలనీ వాసుల హర్షం
- వరంగల్ వాయిస్ కథనానికి స్పందన

వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలోని హంటర్ రోడ్డు దుర్గాదేవి కాలనీ ప్రధాన సమస్య పరిష్కారమైంది. కాలనీ దినదినాభివృద్ధి చెందుతున్నా రహదారి సౌకర్యం లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది. అయితే స్థానికులతో చర్చించి అక్కడి సమస్యలను వరంగల్ వాయిస్ దినపత్రికలో దుర్గాదేవి కాలనీలో దుర్గంధం పేరిట వార్తా కథనాన్ని ప్రచురించి సమస్యను అధికారుల దృష్టికి తీసుకొచ్చింది. దీంతో స్పందించిన బల్దియా అధికారులు దుర్గాదేవి కాలనీ వాసుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా కల్వర్టు నిర్మించారు. దీంతో స్థానికులు వరంగల్ వాయిస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

– వరంగల్ వాయిస్, వరంగల్




8లో..

# ఏముద్ధరించారని సంబురాలు..

- ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకా..
- రూ.46వేల కోట్లు అప్పులు తెచ్చినందుకా..
- 6 గ్యారెంటీలు..66 మోసాలు చేశారనా
- మంత్రి ఉన్నా అభివృద్ధి శూన్యం
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్
- కాంగ్రెస్ ఏడాది పాలనపై ఛార్జ్ షీట్ విడుదల

వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
మంగళవారం, డిసెంబర్ 03, 2024



# వర్షార్పణం..

- రైతును నిండా ముంచిన అకాల వర్షం
- ఐకేపీ కేంద్రంలోనూ రక్షణ కరువు
- సెంటర్ లోనే తడిచి ముద్దయిన ధాన్యం
- కొనేవారు లేక ఆగమాగం
- గన్నీ బ్యాగులూ అంతంతమాత్రమే



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల మండలంలో సోమ, మంగళవారాల్లో కురిసిన అకాల వర్షంతో రైతన్నలు ఆగమవుతున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో వరి కోతలు పూర్తి కారవడంతో ధాన్యాన్ని ఐకేపీ కేంద్రాలకు తరలించారు. అయితే అక్కడికి తరలించిన ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉందన్న నెపంతో కొనుగోలు చేసేందుకు నిరాకరించారు. దీంతో అక్కడే ధాన్యాన్ని ఆరబోశారు. ఐకేపీ కేంద్రానికి తీసుకొచ్చినా అక్కడ సరియైన ఏర్పాట్లు లేకపోవడంతో సోమవారం రాత్రి ఒక్క సారిగా కురిసిన వర్షంతో అక్కడ ఆరబోసిన వందలాది బస్తాల ధాన్యం వర్షార్పణం అయింది. ఇంకా వేల ఎకరాల్లో వరి కోయాల్సిన ఉండగా అకాల వర్షంతో నేలమట్టం అయిందన్నారు. ఈ వర్షాలతో భూమి తడిచి మిషన్ కోతకు అనుకూలంగా లేకపోవడంతో ఎక్కడి కోతలు అక్కడే నిలిచిపోయాయి. అకాల వర్షాలతో మిర్చి పంటకు కాయకుళ్ళు, పండాకు బూజు తెగుళ్ల బారిన పడి మిర్చి పంట తాలు కాయలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అన్నీ సమస్యలే..

ఐకేపీ ఆధ్వర్యంలో మండలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు తిష్ఠ వేశాయి. ఐకేపీ కేంద్రాల్లో ధాన్యంను వర్షం నుంచి రక్షించేందుకు కావాల్సినన్న టార్పాలిన్ లు లేకపోవడంతో చిరు జల్లులకు కూడా ధాన్యం తడిసి ముద్దవుతోంది. కొందరు రైతులు సొంత ఖర్చులతో టార్పాలిన్ లు తెచ్చుకుంటున్నారు. దీనికి తోడు గన్ని బస్తాల కొరత వేధిస్తోంది. అదృష్టం భాగుండి రైతులు తెచ్చిన ధాన్యం కొనుగోలు చేసినా దానిని గన్నీ బ్యాగుల్లో ఎత్తేందుకు కావాల్సినన్ని లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ధాన్యాన్ని బస్తాల్లో నింపినా ట్రాన్స్ పోర్ట్ సమస్యలు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి.

### తేమతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలి..

అధికారుల కొర్రీలతో ఆరుగాళం కష్టపడి పండించిన పంట నీటిపాలు కావాల్సి వచ్చిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి తేమతో సంబంధం లేకుండా ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ధాన్యం పండిస్తే చేతికాడికి వచ్చిన బుక్క నీటి పాలైందని రైతులు కన్నీటి పర్యంతం అయ్యారు. పత్తి చేను ఏరివేసే దశలో ఉండగా అకాల వర్షంతో అది పనికిరాకుండా మారింది. దీంతో తడిసి ముద్దయిన కాటన్ రంగా మార్చి నాణ్యత దెబ్బతింది. ఎకరాకు రూ.15 నుంచి కే,20 వేల వరకు పెట్టుబడి పెట్టి తీరా పత్తి ఏరే దశలో వర్షాలు పడడంతో పత్తి నాణ్యత తగ్గి రైతుకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందంటున్నారు. మొక్కజొన్న పంట కంకి పూతదశలో ఉండగా అకాల వర్షంతో పూత రాలి మొక్కజొన్న పంట పాలెక్కక నష్టపోయే ఆస్కారం ఉందని రైతులు అన్నారు. ఇప్పటికైనా రైతులను రాష్ట్ర ప్రభుత్వము అన్ని విధాల ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# 'పరికిపండ్ల'కు అభినందనలు

- నూతన గృహ ప్రవేశం సందర్భంగా ప్రశంసలు

**వరంగల్ వాయిస్, షామీర్ పేట :** హైదరాబాద్ లోని బిట్స్ ఫిలానీ క్యాంపస్ సమీపంలోని షామీర్ పేట్ అక్షర వనంలో మధ్య ప్రదేశ్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఇంచార్జి ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి నూతన గృహ ప్రవేశం అంగరంగ వైభవంగా సాగింది. ఈ సందర్భంగా పలువురు సన్నిహితులు, బంధువులు, మిత్రులు ఈ కార్యక్రమానికి హాజరై నరహరి దంపతులను అభినందించారు. నూతన గృహ ప్రవేశం సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ, సీనియర్ జర్నలిస్ట్ వేముల సదానందం నేత హాజరై నరహరి దంపతులకు శాలువ కప్పి, విగ్నేశ్వరుని ప్రతిమ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గృహ ప్రవేశం సందర్భంగా అందరు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయడం సహజం. కానీ మద్య ప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి గృహప్రవేశం సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు అన్నారు.



# లింక్ తెగిన గూడ్స్

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** గూడ్స్ రైలు లింక్ తెగిపోయి రెండు భాగాలుగా విడిపోయిన సంఘటన మహబూబాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని 436/12 కిలో మీటర్ రాయి వద్ద జరిగింది. గూడ్స్ రైలు రెండుగా విడిపోయిన విషయాన్ని గమనించిన రైలు గార్డు లోకో పైలట్ ను అప్రమత్తం చేయడంతో రైలును వెంటనే నిలిపివేశారు. సమాచారం తెలుసుకొని రైల్వే ఉన్నతాధికారులు, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ముందుకు వెళ్లిన గూడ్స ఇంజన్ ను వెనక్కి రప్పించి విడిపోయిన మూడు బోగీలను జత చేసి మరమ్మతులు చేపట్టి రైలును అక్కడి నుంచి పంపించి వేశారు. గూడ్స్ రైలు ఖాళాగా డోర్నకల్ రైల్వే స్టేషన్ నుంచి కాజీపేటకు వెళ్తున్నది. ఈ రైలు రెండుగా విడిపోవడంతో 45 నిమిషాలపాటు నిలిచిపోయింది. దీంతో ఎగువ మార్గంలో వెళ్ళాల్సిన పలు రైల్లు ఆలస్యంగా నడిచాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యం

- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు
- క్యాంప్ కార్యాలయంలో వినతుల స్వీకరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధి ఓ సిటీలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి వాటిని అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారన్నారు. ఏ సమస్యలున్నా ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చున్నారు. కార్యకర్తలకు, నాయకులకు ఏ ఆపద వచ్చిన కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటారని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు ప్రజలకు మరోసారి స్పష్టం చేశారు.


### కొండా మురళిని కలిసిన శ్రీనివాస్

మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావును కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి కృష్ణుడి ప్రతిమను అందజేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం క్యాంపు కార్యాలయంలో



కొండ మురళీధర్ రావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విజయ రాంచందర్, రాధిక, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, జనగామ :** గెజిటెడ్ అధికారులు సామాజిక బాధ్యత, ఉద్యమ స్ఫూర్తి తో పని చేయాలని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు కోరారు. సోమవారము సాయంత్రం విజయ ఫంక్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జనగామ జిల్లా మహా సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక జరుపుకొని ప్రమాణ స్వీకారం చేశారు. టీజీఓ కేంద్ర సంఘం కోశాధికారి ఉపేందర్ రెడ్డి, ముదిగొండ చంద్ర శేఖర్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. అధ్యక్షులుగా పంచాయితీ రాజ్ డీఈఈ చంద్రగిరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే అసోసియేట్ ప్రెసిడెంట్ గా పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ డి.సారంగపాణి, మహిళా అధ్యక్షురాలిగా స్వరూప, కార్యదర్శిగా సహకార శాఖ సహాయ రిజిస్ట్రార్ ఎన్. కర్నోలియస్, కోశాధికారి గా పంచాయతీ రాజ్ శాఖ ఏఈ గౌస్ పాష లతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పదేళ్లలో జరగని అభివృద్ధి ఏడాదిలో..

## సమష్టి కృషి ఫలితమే ప్రజా పాలన విజయోత్సవాలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజా ప్రభుత్వం ఏర్పడి తొలి ఏడాది విజయవంతంగా అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందించిన క్రమంలో తొమ్మిది రోజుల పాటు ప్రజా పాలన విజయోత్సవాల సంబరాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం అర్బన్ డే సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని కాకతీయ మెడికల్ కాలేజ్ ప్రాంగణం నుంచి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వరకు నిర్వహించిన 2కే రన్ ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. కేఎంసీ నుంచి జీడబ్ల్యూఎంసీ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి, మున్సిపల్ కార్యాలయంలోని ఇండోర్ స్టేడియంలో బల్దియా కార్మికులకు హెల్త్ కిట్ లను, చలికాల రక్షణ దుస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ గడిచిన ఏడాది కాలంలో రాష్ట్రంలో, హనుమకొండ జిల్లాలో వచ్చిన అభివృద్ధి మార్పును ప్రజలు గమనించాలని, పదేళ్లుగా చేయలేని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టారని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హనుమకొండ చౌరస్తాలో ఇచ్చిన హామీ మేరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ అమలు, మాస్టర్ ప్లాన్ కు నిధులను కేటాయించి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకున్నారని పేర్కొన్నారు. ఏడాది కాలంలో ప్రజా ప్రతినిధుల ప్రోత్సాహం, అధికారుల సమిష్టి సహకారంతో అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవరకొండ విజయ లక్ష్మీ సురేందర్, సయ్యద్ విజయశ్రీ రాజాలి, మామిండ్ల రాజు, స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### జంక్షన్ అభివృద్ధి పనుల ప్రారంభం..

వరంగల్ వాయిస్, బాలసముద్రం : ప్రజా పాలన విజయోత్సవాలలో వేడుకల్లో భాగంగా మంగళవారం హనుమకొండ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బాలసముద్రంలో రూ.23.50లక్షలతో నిర్మించిన ఈఫిల్ టవర్, కాజీపేట జంక్షన్ వద్ద రూ.28లక్షలతో జంక్షన్ సుందరీకరణ పనులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

## పంచ్ పడితే పతకమే



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ డిస్టిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్జీఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్-17, 19 ఉమెన్స్ బాక్సింగ్ టోర్నమెంట్ కార్యక్రమం నిర్వహించారు. బాక్సింగ్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా 60వ డివిజన్ కార్పొరేటర్ డా.దాస్యం అభినవ్ భాస్కర్ పాల్గొని మాట్లాడారు. మహిళా శక్తి జాతీయ క్రీడారంగంలోనే కాక, ప్రపంచ స్థాయిలో మన భారతదేశానికి ప్రత్యేక స్థానాన్ని నిలిపినటువంటి నికాత్ జరీన్ మన తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన క్రీడాకారిణి కావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. భారతదేశ చరిత్రలో ఒక ఝాన్సీ రాణి, లక్ష్మీ బాయి, రాణి రుద్రమదేవి లాంటి గొప్ప వీరవనితలు పుట్టినటువంటి దేశం మన భారతదేశం. ఇలాంటి గడ్డమీద పుట్టినందుకు మనం ఎంతో అదృష్టవంతులమని అన్నారు. జాతీయత మన ఊపిరి, దేశభక్తి మన ప్రాణం అనే నినాదం చేసి ప్రతి ఒక్క క్రీడాకారిణి లోపల ఉత్తేజాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఇద్దరు ఎస్ఐల బదిలీ

**వరంగల్ వాయిస్, క్రైం :** వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఎస్ఐలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. సీసీఈఆర్బీ నుంచి అటాచ్ పై మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న జి.శ్రీదేవిని వెస్ట్ జోన్ పరిధిలోని తరిగొప్పుల పోలీస్ స్టేషన్ కు బదిలీ చేయగా, నల్లబెల్లి పోలీస్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న టి.ప్రశాంత్ బాబు గీసుకొండ ఎస్సైగా బదిలీ అయ్యారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండలంలోని నాగయ్యపల్లె గ్రామానికి చెందిన గుండాల భయన్నఇటీవల అనారోగ్యంతో మరణించగా డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి (ఏబీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు రూ.4,000 ఆర్థిక సహాయం అందించారు. గుండాల భయన్న కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదాసి శ్రీనివాస్, మాదాసి సాంబయ్య, గుండాలమోహన్, మాదాసి సారంగం, గుండాల మల్లస్వామి, మాదాసి సిద్ధార్థ, మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు




**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ప్రజారంజక పాలన అందించుటకు ప్రజలు అవకాశం ఇచ్చి ఒక సంవత్సరం పూర్తైన సందర్భంగా నెల్లికుదురు మండలంలో ఘనంగా టపాకాయలు కాల్చి అంబేద్కర్ సెంటర్ లో కాస్యతాండ బానోత్ బాలాజీ నాయక్ కు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు వైస్ ఎంపీపీ జల్ల వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గుగులోత్ బాలాజీ నాయక్, పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, జిలకర యాలాద్రి, జాగిరి యాక సాయిలు, గుగులోతు భాస్కర్ నాయక్, కొప్పు శ్రీనివాస్, కుమ్మరి కుంట్ల మౌనేందర్, డాక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు, గుగులోతు రాజు, గుగులోత్ ప్రకాష్, గుగులోత్ శీను తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరం



**వరంగల్ వాయిస్, దామెర :** జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దామెర మండలం తక్కళ్లపాడు గ్రామంలో మంగళవారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఊరుగొండ పశువైద్యాధికారి డాక్టర్.దీపిక రైతులను ఉద్దేశించి మాట్లాడుతు రైతులు తమ పాడి పశువులు ఎదకు వచ్చినప్పుడు గుర్తించి సకాలంలో కృత్రిమ గర్భధారణ గోపాల మిత్రుల ద్వారా చేపించాలని సూచించారు. ఈ శిబిరంలో 32పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణి చేయడం జరిగింది. ఈ శిబిరంలో వీఎల్వో లక్ష్మణ్, గోపాలమిత్ర సూపర్ వైజర్ ప్రకాష్ రెడ్డి, గోపాలమిత్రులు మధుకర్, సుమన్, గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గురుకుల బాటలో ఉద్రిక్తత



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లాలోని మడికొండలో సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ గురుకుల పాఠశాలలో బీఆర్ఎస్ గురుకుల బాటలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి, కార్పొరేటర్లు రాధిక రెడ్డి, రవి నాయక్ ల ఆధ్వర్యంలో సందర్శన నిమిత్తం ఆశ్రమ పాఠశాలకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను ఆశ్రమ పాఠశాలలోనికి రానివ్వకుండా పోలీసులు అడ్డుపడ్డారు. అనుమతి లేదంటూ బీఆర్ఎస్ నాయకులతో పోలీసుల వాగ్వాదానికి దిగారు. వారితో పాటు 50 మంది కార్యకర్తలను బలవంతంగా అరెస్టు చేసి మడికొండ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ అరకొర వసతులతో నిర్వహిస్తున్న గురుకులాల తీరును మార్చేందుకు సమస్యలను తెలుసుకునేందుకే ఈ గురుకుల బాట పట్టామన్నారు. సమస్యలు తెలుసుకునేందుకు వచ్చిన మమ్మల్ని ఆపడం విడ్డూరంగా ఉంది. మేం సంఘ విద్రోహ శక్తులం కాదు కదా? అని ప్రశ్నించారు. విద్యార్థులకు మావంతు సహాయం చెయ్యడానికి వచ్చాం తప్పా రాజకీయాలు చేయడానికి కాదన్నారు. మేం గతంలో పాఠశాలల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాం. ఎన్నడూ ఇంత నిర్బంధం లేదన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పదినెలల కాలంలోనే 49 మంది విద్యార్థులు మరణించారు. సుమారు 1500 మంది ఆస్వస్తకు గురై ఆసుపత్రి పాలయ్యారు. గురుకుల పాఠశాల పిల్లలు హాస్టల్ లో కంటే హాస్పిటల్ లోనే ఎక్కువగా ఉంటున్నారు. అంతా బాగుంటే లోపలికి అనుమతి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పాలన చాతకాక ఉపాధ్యాయులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తుంది. పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులను గేటు దగ్గర కాపలాకు పెట్టడం దారుణమన్నారు. సమస్యలకు పరిష్కారం చూపకుండా ప్రభుత్వం ఇలాంటి నిర్బంధాలకు పాల్పడడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. గురుకులాలు భాగయ్యే వరకూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంబడిస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



**వరంగల్ వాయిస్, తొర్రూరు:** ఇటీవల కాలంలో హార్ట్ ఎటాక్ తో అకాల మరణం చెందిన తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ కు చెందిన కుంట కొమ్ము (పెద్ద) సోమయ్య కుటుంబానికి గత 30 సంవత్సరాలుగా నిరంతరాయంగా కొనసాగుతున్న ప్రక్రియలో భాగంగా 75 కేజీల బియ్యాన్ని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెదగాని సోమన్న అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేదా వెంకటేశ్వర్లు, యాకయ్య, అరవపెల్లి , చంద్రయ్య, సోమయ్య, సాగర్, యాకయ్య, ఎల్లయ్య, చంద్రయ్య, యాకయ్య, వెంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ అమరవీరులను మరువం

## దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ అమరవీరులను మరువమని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మలిదశ తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో అమరుడైన కాసోజు శ్రీకాంతా చారి వర్ధంతి సందర్భంగా మంగళవారం కార్యక్రమాన్ని బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. శ్రీకాంతాచారి చిత్రపటానికి పూల మాలలు వేసి దాస్యం వినయ్ భాస్కర్ నివాళులు అర్పించి జోహార్ శ్రీకాంతాచారి అని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అమరుల త్యాగంతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. అమరుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ అమరవీరుల ఆకాంక్షల మేరకే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన సాగించారన్నారు. స్వరాష్ట్రం నుంచి బంగారు తెలంగాణ సాకారం వరకు తెలంగాణ అమరవీరులే స్ఫూర్తి అని కొనియాడారు. అమరవీరుల త్యాగాలను తెలంగాణ సమాజం, బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నడూ మరవరని తెలిపారు. తెలంగాణ కోసం నిరంతరం కొట్లాడుతామని, తెలంగాణ సమాజ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, జోరిక రమేష్, సీనియర్ నాయకులు సుంచు కృష్ణ, డివిజన్ అధ్యక్షులు కనకరాజు, సదాంత్, కోటేశ్వర్ రావు, నాయకులు రమేష్, రామ్మూర్తి, అఫ్జల్, మహేష్, పాతిమా చారి, జానకీ రాములు, కొండ్ర శంకర్, ప్రభాకర్, మూటిక రాజు యాదవ్, జితేందర్, రాజు, గౌస్ ఖాన్, రాజశేఖర్, జ్యోతి, దేవి, పావని, సునిత, లత, విద్యార్థి నాయకులు కంజర్ల మనోజ్ కుమార్, కలకోట్ల సుమన్, ఆరూరి రంజిత్, బైరపాక ప్రశాంత్, గంద్ర కోట రాకేష్ యాద్, నరేందర్, పిల్లల నాగరాజు, గొల్లపెల్లి వీరస్వామి, మధుకర్, టోని, పబ్బోజు శ్రీకాంతాచారి, పాల్సన్ రాజ్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**వరంగల్ వాయిస్, దామెర :** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని దామెర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ అధ్యక్షత వహించగా అతిథులుగా మండల డెవలప్ మెంట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ రంగాచారి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు మండలంలోని వివిధ గ్రామాల నుంచి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా విద్యార్థులకు సంబంధించి అవయవ లోపాలను గుర్తించి వారికి సరైన చికిత్స చేయిస్తూ ప్రతి ఒక్కరిని పాఠశాలలో నమోదు అయ్యేలాగా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రుల పైన, అలాగే సమాజం పైన ఉందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పరిషత్ డెవలప్ మెంట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లోపం అనేది శరీరానికే గాని చదువుకు మానసిక ఎదుగుదలకు కాదని, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గ్రహించే విద్యార్థులకు ఏదైనా పెన్షన్ కు సంబంధించి, సదరం సర్టిఫికెట్ కు సంబంధించి సమస్యలు ఉంటే తమని కలిసి అప్పీలు చేసుకుంటే వెంటనే వారికి రావాల్సిన సదుపాయాలన్నీ కల్పిస్తామని తెలియజేశారు. దీని తర్వాత విద్యార్థులందరికీ ఆటలు పోటీలు నిర్వహించి మ్యూజికల్ చైర్, రన్నింగ్ రేస్ లలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## నీలారపు అశోక్ కుమార్ కు ఉత్తమ కౌన్సిలర్ అవార్డు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హెచ్ఐవీ ఎయిడ్స్ నిర్మూలనకు విశేష కృషి చేసిన వారికి ఇచ్చే అవార్డులు వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి ఐసీటీసీ కౌన్సిలర్ నీలారపు అశోక్ కుమార్ వరంగల్ ఐఎంఏ హాల్ లో జరిగిన కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, డీఎంహెచ్ఓ డా.సాంబ శివ రావుల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. గత ఇరవై సంవత్సరాలుగా ఆసుపత్రిలో పేషెంట్లకు హెచ్ఐవీ టెస్ట్ లు చేయించి వైరస్ ఉన్న వారిని గుర్తించి వారికి ప్రత్యేక కౌన్సిలింగ్, వారి జీవిత కాలం పెంచేందుకు ఎఆర్ టీ మందులను ఐసీటీసీ కౌన్సిలర్ నీలారపు అశోక్ కుమార్ అందిస్తున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత నీలారపు అశోక్ కుమార్ ను డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంమూర్తి, వైద్యులు ఐసీటీసీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్, నర్సింగ్ సూపరిండెంట్ ఫ్లోరెన్స్, ఐసీటీసీ ల్యాబ్ టెక్నీషియన్ లడే రమేష్, పారా మెడికల్ సిబ్బంది తదితరులు అభినందించారు.

## భూపతి శశాంక్ ను అభినందించిన నిమ్మల



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్రం నుంచి ఇస్రో అధికారికంగా నియమించిన ట్యూటర్ భూపతి శశాంక్ ను ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ కలసి అభినందనలు తెలిపారు. నిమ్మల శ్రీనివాస్ శశాంక్ కు స్వయానా మేనమామ మంగళవారం బాలసముద్రంలోని వారి ఏన్షియంట్ టెక్నాలజీ కార్యాలయంలో కలసి రానున్న కాలంలో మరిన్ని పరిశోధనలు జరిపి, విద్యార్థులకు ఖగోళ శాస్త్రం గురించి మరింత అవగాహన పెంచాలని శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శశాంక్ తల్లిదండ్రులు భూపతి శంకర్, శ్యామలా తదితరులు పాల్గొన్నారు.

## భాధితులకు దొమ్మాటి సాంబయ్య చేయూత



**వరంగల్ వాయిస్, పరకాల :** మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో కొద్దిరోజుల క్రితం అకాల మరణం చెందిన బొచ్చు సాంబయ్య, బొచ్చు కషికల శంకర్ కుటుంబాలను టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య పరామర్శించారు. వారివారి కుటుంబాలకు ఆర్థిక సహాయంగా క్వింటాల్ బియ్యం పంపించగా మంగళవారం ఉదయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాలకు బియ్యం అందిచడం జరిగింది.

## నిత్యావసర సరుకులు అందజేత



**వరంగల్ వాయిస్, వరంగల్ సిటీ :** వరంగల్ నగరంలోని శివనగర్ ప్రాంతంలో నివసిస్తున్న ఒక ఆర్యవైశ్య కుటుంబ యజమాని వేణుగోపాల్ ఈ మధ్య కాలంలో మరణించారు. దీంతో ఆ కుటుంబంలోని భార్య, ఇద్దరు పిల్లల జీవనం కష్టంగా ఉందన్న విషయం తెలుసుకున్న వరంగల్ గిర్మాజీపేట ప్రాంతానికి చెందిన సాయి భక్తులు దాతల సహకారంతో సేకరించిన నిత్యావసర వస్తువులు, బియ్యం మంగళవారం వారి నివాసానికి వెళ్లి వేణుగోపాల్ భార్య నాగమణికి అందచేసి చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో గర్నెపల్లి సుధాకర్, గోపిశెట్టి బుచ్చన్న, దివ్వెల పూర్ణచందర్, ఆర్.వెంకటేశ్వర్లు, రామేశ్వర్, రవీందర్, దాతలు బచ్చు సూరయ్య సూరమ్మ, వకులాభరణం ఆంజనేయులు రమాదేవి (సాయికిరణ్) రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

# ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలి

- డిసెంబర్ 5 న కలెక్టరేట్ల ఎదుట ధర్నా
- జయప్రదం చేయాలని గాదగోని రవి పిలుపు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** 2023 డిసెంబర్ 7న రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ముందు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీ పేరుతో అధికారంలోకి వచ్చింది. ఆ హామీలను 100 రోజుల్లో అమలు చేసి తీరుతామన్నారు. కానీ, నేడు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కుంటి సాకులతో దాట వేస్తుందని, కారణం మాత్రం బీఆర్ ఎస్ పై నెట్టుతున్నదన్నారు. ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజాస్వామ్య ప్రభుత్వం అనుసరించే విధానం కాదని ఎంసీపీఐ(యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. హైదరాబాద్ ఓంకార్ భవన్ లో మంగళవారం ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యాలయం నుంచి పత్రికా ప్రకటన విడుదల చేశారు. నవంబర్ 29, 30 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వం పాలనా విధానం ప్రత్యామ్నాయం గురించి లోతైన చర్చలు అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేయకుండా ఏడాది ఉత్సవాలను నిర్వహించటం ఏమిటిని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. కేసిఆర్ పాలనా వైఫల్యాలను చెప్పుకుంటూ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుప చూస్తున్నదని దుయ్యబట్టారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలైన చేయూత పెన్షన్లు, రైతు రుణమాఫీ, రైతు బంధు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలను, వ్యవసాయ కార్మికులకు, మహిళలకు, ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను, ఇందిరమ్మ గృహ నిర్మాణం, పేద ప్రజలకు నివాసం స్థలాలు పట్టాలు, ఇండ్లు నిర్మాణం, ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామిక పునరుద్ధరణ, బూటకపు ఎన్కౌంటర్ లు తక్షణమే నిలిపివేయాలని కోరుతూ డిసెంబర్ 5న కలెక్టర్ కార్యాలయాల ఎదుట ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నాలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజలు విజయవంతం చేయాలని ఎంసీపీఐ(యూ) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చిందని రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

మంగళవారం, డిసెంబర్ 03, 2024

# పరకాల అభివృద్ధికి సహకరించాలి

## ➲ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** మంగళవారం పరకాల మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలన–ప్రజా విజయోత్సవాలలో భాగంగా 7, 8వ వార్డులో అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పర్యటించారు. రాజుపేట, సీతారాంపురం తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. అనంతరం ప్రజల నుంచి వచ్చే వినతులను స్వీకరించి, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టి పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా రాజుపేట, సీతారాంపురం గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల పట్టణంలోని డ్రైనేజీ రోడ్లు పరిస్థితిని అంచనా వేసి ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఒక కన్సల్టెన్సీ ద్వారా అంచనా వేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి 45 కోట్లు ఇవ్వాలని కోరామన్నారు. మూడు దశలలో అభివృద్ధి చేసేందుకు మొదటి విడతలో 15 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. అమృత్ పథకం కింద 11 కోట్లతో వాటర్ ట్యాంక్ పైప్ లైన్, తదితర పనులు చేపడుతున్నామన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడుతున్నామని, వచ్చే మూడు సంవత్సరాలలో పరకాల పట్టణాన్ని రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్య పరిష్కరించి 100 శాతం అభివృద్ధి చేస్తామన్నారు. పరకాల నుంచి ఎర్రగట్టు గుట్ట వరకు 14 కిమీ నాలుగో లైన్ల రోడ్డు మంజూరైనదని, ఇటీవల సీఎం శంకుస్థాపన చేశారన్నారు. రోడ్లకు ఇరువైపులాడ్రైనేజీని నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో పెట్టి ప్రజలకు వివరించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని అన్నారు. రాష్ట్రంలో ఏడు లక్షల కోట్ల అప్పు ఉన్నదనే సంగతి ఏ సందర్భంలో కూడా తెలియజేయలేదన్నారు.

# కాసోజు శ్రీకాంతాచారికి ఘన నివాళి

**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ వద్ద తెలంగాణ ఉద్యమ ఫోరం మండల అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు పాల్గొని శ్రీకాంతాచారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ అంటేనే విప్లవాల గడ్డ, ఆ గడ్డ మీద పుట్టిన పులి బిడ్డ శ్రీకాంతాచారి అని కొనియాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన కాసోజు శ్రీకాంతా చారి త్యాగం మరువలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బైరి అశోక్, కార్యదర్శి గఫర్, కోశాధికారి గరుగు రాజు, కత్తుల శ్రీనివాస్, మండల మీడియా కన్వీనర్ ముదురకోల నాగరాజు, పట్టణ అధ్యక్షులు అర్షం కూమార్, మేరుగు వెంకన్న, బోట్ల మధు, చిన్నపెల్లి శీను, ఉద్యమకారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.





## మహబూబాబాద్ లో..

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** శ్రీకాంతాచారి వర్ధంతిని తెలంగాణ అమరవీరుల దినోత్సవంగా ప్రకటించాలని తెలంగాణ ఉద్యమనాయకులు శంతన్ రామరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శ్రీకాంతాచారి 14వ వర్ధంతిని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా మంగళవారం నాడు అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పార్లమెంట్ కన్వీనర్ ధరమ్ సోత్ నారాయణ్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో శంతన్ రామరాజు, న్యాయవాది దర్శనం రామకృష్ణ, గుగులోత్ రాములు నాయక్ లు శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం శంతన్ రామరాజు మాట్లాడుతూ కనకనలాడే నిప్పుని ముద్దాడిన శ్రీకాంతాచారి బలిదానాన్ని తెలంగాణ సమాజం ఎన్నటికీ మరువదన్నారు. ఈ కార్యక్రమంలో తొలిదశ మలిదశ ఉద్యమకారుడు గుంజే హన్మంతు, బంజెర వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# బాల మల్లేష్ మృతి సీపీఐకి తీరని లోటు

## ▪ సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ అకస్మిక మృతి సీపీఐకి తీరని లోటని సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లాలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీకేఎంయూ కామ్రేడ్ బాల మల్లేష్ సంతాప సభ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మునిగాల భిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బాల మల్లేష్ చిత్రపటానికి సీపీఐ, బీకేఎంయూ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి హనుమకొండ జిల్లా సీపీఐ కార్యదర్శి భిక్షపతి హాజరై మాట్లాడుతూ బాల మల్లేష్ మృతి సీపీఐ పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి భిక్షపతి మాట్లాడుతూ ఎర్రజెండా పోరాటాలకు ఆకర్షితులైన విద్యార్థి ఉద్యమంలో పనిచేసిన బాల మల్లేష్ రాష్ట్రస్థాయిలో ఉద్యమాలు నడిపారని గుర్తు చేశారు. పార్టీ బలోపేతానికి, ప్రజా పోరాటాలకు బాల మల్లేష్ ఆదర్శంగా నిలిచి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. అతి చిన్న వయసులోనే బాల మల్లేష్ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని, బాల మల్లేష్ ఆశయాలను ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రే లక్ష్మణ్, బీకేఎంయూ రాష్ట్ర సమితి సభ్యులు మద్దెల ఎల్లేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గోకల రాజయ్య, కాజీపేట మండల కార్యదర్శి బొట్టు భిక్షపతి, మునిగాల స్వామి, స్వరూప, రమాదేవి పాల్గొన్నారు.

# రైతులకు సమగ్ర సస్య రక్షణ కిట్లు



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలని పులుకుర్తి గ్రామంలో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రైతు క్షేత్ర పాఠశాలలో భాగంగా రైతులకు సమగ్ర సస్య రక్షణ కిట్లు (IPM) అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హోన్నప్ప గౌడ పర్యవేక్షణలో గత మూడు నెలల నుంచి క్షేత్రస్థాయిలో పత్తి పంట నాటినప్పటి నుంచిపంట చేతికి వచ్చు వరకు పాటించవలసిన అన్ని సస్య రక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకట రెడ్డి మాట్లాడుతూ పురుగుమందులు వాడే తప్పుడు పాటించవలసిన జాగ్రత్తల గురించి చాలా విషయాలు చెప్పి IPM కిట్ ఉపయోగాలు వివరించారు. అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయ్ శంకర్ రైతులకు పురుగు గుడ్లపై వేప నూనె పిచి కారి, రెక్కల పురుగుపై నిఘా పెట్టటానికి లింగాకర్షక బుట్టలు, ట్రైకోగ్రామా గుడ్డు పరాన్న జీవి ఉపయోగం గురించి వివరించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు మాట్లాడుతూ సమగ్ర సస్యరక్షణ అంటేనే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించాలనేది ఈ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశమని రైతులకు వివరించారు. లింగాకర్షక బుట్టలు, జిగురు అట్టలు, గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమగ్ర సస్యరక్షణ కేంద్రం, హైదరాబాద్ అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బసవన్నప్ప, వ్యవసాయ అధికారి రాకేష్, వ్యవసాయ విస్తరణ అధికారి రామకృష్ణ, రైతు సంఘం అధ్యక్షులు కె.లక్ష్మణ్, వేణుగోపాల్, రాంబాబు, గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

# వంగిపోయిన కరెంట్ స్తంభాన్ని తొలగిస్తాం

## ఎలక్ట్రికల్ డీఈ మల్లికార్జున్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 40 వ డివిజన్ చెట్లోళ్ల గడ్డ వద్ద వంగిపోయిన కరెంట్ స్తంభాన్ని తొలగిస్తామని ఎలక్ట్రికల్ డీఈ శెంకేషి మల్లికార్జున్ తెలిపారు. గత 2 మాసాల నుంచి పైపు లైన్ లేకేజి అయి నీరు వృథా అవుతుందని కార్పొరేటర్ మరుపల్ల రవి మహా నగర పాలక సంస్థ ఏఈ ముజామిల్ కు తెలియజేశారు. దీంతో కరెంట్ స్తంభం పక్కనే లీకేజి గుంతను తవ్వినచో కరెంట్ స్తంభం పడిపోయే అవకాశాలు ఉన్నాయన్నారు. ఎలక్ట్రికల్ అధికారుల సహకారం అవసరమని తెలియపరిచినందున కార్పొరేటర్ మరుపల్ల రవి ఎలక్టికల్ డీఈ మల్లికార్జున్ ఏఈ సంపత్ లకు తెలియ పరచగా వారు వెంటనే వచ్చి పరిశీలించి గుంతను త్రవ్వినచో పడిపోయే అవకాశాలు ఉన్నాయని గ్రహించారు. డివిజన్ లోని అనేక స్తంభాలు తీగలు అస్త వ్యస్థంగా ఉన్నాయని కార్పొరేటర్ మరుపల్ల రవి డీఈకి తెలియ పరచగా ప్రధాన రహదారిపై నూతనం గా ఏర్పాటు చేసిన కరెంట్ స్తంభాలు స్మార్ట్ సిటీ ఫండ్ క్రింద ఏర్పాటు చేయడం జరిగిందని కార్పొరేషన్ అధికారుల చొరవతో త్వరలో పనులు పూర్తి కావస్తాయని డీఈ మల్లికార్జున్ తెలిపారు. పరిశీలనలో ఏఈ ముజామిల్ ఎలక్ట్రికల్ ఏఈ సంపత్, ఫోర్ మెన్ బిర్రు కృష్ణయ్య, కుండె రాజు, కుమారస్వామిలు ఉన్నారు.

# సీఎం గారు న్యాయం చేయండి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తనకు న్యాయం చేయాలని జనగామ జోన్ –Vలో డీఈఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కమిడ్రీ పవన్ బాబు సీఎం రేవంత్ రెడ్డిని పత్రికాముఖంగా కోరుతున్నారు. తన జీవిత భాగస్వామి హనుమకొండ జిల్లాలో పనిచేస్తున్నప్పటికీ అనేక ప్రయత్నాల తర్వాత స్థానిక కేడర్ ల మార్పు కోసం ప్రభుత్వం 317 మంది బాధిత ఉద్యోగులకు అవకాశం ఇచ్చింది. కానీ, ఉద్దేశపూర్వకంగా హనుమకొండలో సీనియర్ అసిస్టెంట్ పోస్ట్ ఖాళీగా ఉండగా 2024 డిసెంబర్ 2న ఆర్ జేడీఎస్ ఈ వరంగల్ భర్తీ చేసింది. అయినప్పటికీ ప్రభుత్వం జీవిత భాగస్వామి కోసం జీవో విడుదల చేసినప్పటికి నాకు పోస్టింగ్ లేదని తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన జీఓ వల్ల ఉపయోగం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తనకు న్యాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# శ్రీకాంతాచారి ప్రాణ త్యాగం మరువలేనిది

## బీఆర్ఎస్వీ కేయూ శాఖ ఇంచార్జి జెట్టి రాజేందర్



**వరంగల్ వాయిస్, కేయూ :** తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ అరెస్టును చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి ఆహుతి అయ్యి అమరుడవడయ్యాడని బీఆర్ఎస్వీ కేయూ శాఖ ఇంచార్జి జెట్టి రాజేందర్ అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపిందని ఆయన వర్ధంతిని పురస్కరించుకుని ఆయన అమరత్వాన్ని కొనియాడుతూ బీఆర్ఎస్వీ కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో మొదటి గెట్ వద్ద క్యాంపస్ ఇంచార్జి జెట్టి రాజేందర్ అధ్యక్షతన ఘనంగా శ్రీకాంత చారి చిత్ర పటానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీఆర్ఎస్వీ రాష్ట్ర సీనియర్ నాయకులు డా.పాలమాకుల కొమురయ్య పాల్గొని చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ఆయన ప్రాణ త్యాగం చాలా గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ ఆరూరి రంజిత్, రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్, కందికొండ తిరుపతి, కొనుకటి ప్రశాంత్, పిన్నింటి విజయ్ కుమార్, రోహిత్, సిద్ధు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పరకాల ప్రభుత్వ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మధు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తూ వారి ఉన్నతికి కృషి చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా దివ్యాంగ ఉపాధ్యాయురాలు ఎం.సంధ్యారాణి, 9వ తరగతి విద్యార్థి ప్రదీప్ రెడ్డిలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల ఆకస్మిక తనిఖీ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** సంక్షేమ హాస్టళ్లు, గురుకుల విద్యాలయాల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్న సంఘటనలను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి దిద్దుబాటు చర్యలు చేపట్టేందుకు రాష్ట్ర స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీని నియమించిందని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు అన్నారు. జిల్లా కేంద్రం లోని గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలను ఆకస్మికంగా విశ్వేశ్వర్ రావు బృందం తనిఖీ చేశారు. భోజనం, వసతి గృహ పరిసరాలను కలియ తిరిగి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా, నాణ్యమైన విద్య భోజనం అందచేసేందుకే ఉమ్మడి జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు గురుకుల విద్యాలయాలు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఈ తనిఖీలు చేపట్టామన్నారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను, కూలంకశంగా విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి చంద్రశేఖర్ ఆజాద్, విశ్వేశ్వర్ రావు తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు పాల్గొన్నారు

# ఉద్యమకారుల ఐక్యత చాటాలి

## ➲ జిల్లా అధ్యక్షుడు సందెల సునీల్ కుమార్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్వరాష్ట్రం, స్వపరిపాలన, నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవ నినాదాలతో మలిదశ తెలంగాణ ఉద్యమం ఉధ్రుతాలుగింగదని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సందెల సునీల్ కుమార్ అన్నారు. హనుమకొండలోని హరిత హోటల్ లో ఏర్పాటు చేసినటువంటి ఉద్యమకారుల సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా మలిదశ ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా అమరుడైనటువంటి శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సందెల సునీల్ కుమార్ మాట్లాడుతూ సబ్బండ వర్గాలు ఉద్యమంలో పాల్గొన్నాయి.తొలి దశ ఉద్యమంలో 369 మంది అమరులు కాగా, మలిదశ ఉద్యమంలో సుమారు 1300 మంది అమరులయ్యారన్నారు. కొన్ని ఉద్యమ సంఘాలు, ఉద్యమ ఫోరమ్ ల పేరుతో కొత్తగా కొన్ని సంఘాలు పుట్టుకొచ్చాయని, దీంతో నిజమైన ఉద్యమకారులకు అన్యాయం జరుగుతుందన్నారు. మలి దశ ఉద్యమంలో పాల్గొన్నటువంటి ఉద్యమకారులంతా ఒకే వేదిక పైకి కలిసి రావాలనేటువంటి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సమావేశాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం నాయకులు గుర్రం రఘు, అల్లా బాబు, కాశబోయిన యాకన్న, ఇమ్మడి రవీందర్, గజ్జి సంతోష్, ముద్దసాని వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి నరసింహారెడ్డి, సమ్మన్న, కక్కెర్ల వెంకన్న, ఎదవెల్లి దండయ్య, ఓదెల సమ్మయ్య యాదవ్, కమ్మగాని రమేష్, శంకర్ రావు, కోదండరాం, తుప్పరి పరశురాములు, దూడ మొగిలితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు మాదాసి ఎర్ర సాంబయ్య

## ఆయన సేవలు మరువలేనివి

## డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ!



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భౌతికంగా లేకపోయినా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా గూడుకట్టుకొని ఉన్న నిజమైన ప్రజానాయకుడు మాదాసి ఎర్ర సాంబయ్య అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డిపార్ట్ మెంట్ హనుమకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు. మంగళవారం హనుమకొండలో ప్రముఖ న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి(ఏబీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ తో కలిసి ఎర్ర సాంబయ్య జీవిత చరిత్రకు సంబంధించిన ప్రజానాయకుడు పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు మండలం నాగయ్య పల్లె గ్రామ మొదటి ఉప సర్పంచ్ గా, వార్డు మెంబర్ గా, విద్యా కమిటీ చైర్మన్ గా, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా, ఇందిరమ్మ కమిటీ చైర్మన్ గా, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా వివిధ హోదాల్లో పనిచేసి పేదలకు ఇల్లు కట్టించి, గ్రామంలో రోడ్లు వేయించి, తాగునీటి బావిని మంజూరు చేయించి, గ్రామ అభివృద్ధికి బాటలు వేశాడని, ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలోనే ఆయన కుమారుడు డీబీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ పయనిస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేయడం అభినందనీయమన్నారు. నేటి యువత మాదాసి ఎర్ర సాంబయ్యను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది అసైన్డ్ సమితి (ఏబీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్, దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, నాయకులు మహేష్, ప్రియాంక, రజినీ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల హక్కుల సాధనకై పోరాడుదాం

- జీవో ప్రకారం 5ఎకరాల భూమిని సొసైటీలకు కేటాయించాలి
- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కల్లుగీత కార్మిక హక్కుల సాధనకై పోరాటం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు పిలుపునిచ్చారు. మంగళవారం ఐనవోలు మండలం వెంకటాపురం గ్రామంలో సొసైటీ అధ్యక్షుడు మండల అధ్యక్షుడు బత్తిని నాగరాజు గౌడ్ అధ్యక్షతన సొసైటీ కమ్యూనిటీ హాల్ లో మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్ర సుధాకర్ గౌడ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం ఉద్యమ ఫలితంగానే పెన్షన్ పెంపు, సేఫ్టీ మోకులు వచ్చాయని తెలిపారు. గీత కార్మికుల ప్రధాన సమస్యలైన ఐదు ఎకరాల భూమి, గీత కార్మికుడు ఏ విధంగా మరణించిన 10 లక్షల ఎక్స్ గ్రేషియా, జిల్లాలో నీరా ప్రాజెక్టులు, గీతా కార్మికులకు తగిన బడ్జెట్ కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మిక సంఘం పిలుపునిస్తే తక్షణమే స్పందించాలని ఈ సందర్భంగా వారు కోరారు. అందరం ఐక్యంగా పోరాటం చేసి గీతా కార్మికుల డిమాండ్లను సాధించుకోవాలని మండల అధ్యక్షుడు బత్తిని నాగరాజు గౌడ్ సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు కారంగుల రవి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గట్టు కార్తీక్ గౌడ్ లను మండల కార్యవర్గం సన్మానించారు. ఈ మండల సభలో జిల్లా కార్యవర్గ సభ్యులు కారంగుల రవి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గట్టు కార్తీక్, వనమాల కనపర్తి సొసైటీ అధ్యక్షుడు మద్ది శేఖర్ గౌడ్, కొండపర్తి సొసైటీ అధ్యక్షుడు మునిగాల వెంకటేష్ గౌడ్, సింగారం సొసైటీ అధ్యక్షుడు మునగాల శ్రీనివాస్ గౌడ్, నందనం సొసైటీ అధ్యక్షుడు బుర్ర సురేందర్ గౌడ్, సొసైటీ ఉపాధ్యక్షులు మండల కుమారస్వామి గౌడ్, వల్లాల నాగయ్య గౌడ్, మద్ది దేవేందర్ గౌడ్, మోడెం కృష్ణమూర్తి గౌడ్, గట్టు మల్లయ్య గౌడ్, దూసరి చేరాలు గౌడ్, దొనికెన వెంకటేశ్వర్లు గౌడ్, మండల శ్రీనివాస్ గౌడ్, పూజారి వెంకటేష్ గౌడ్, రమేష్ గౌడ్, మోడెం వెంకటేశ్వర్లు గౌడ్, బండి వెంకటేశ్వర్లు గౌడ్, గీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నటి నర్గీస్ సోదరి అరెస్ట్

## ఇద్దరిని హత్య చేసినట్లు ఆరోపణ



బాలీవుడ్ నటి నర్గీస్ ఫక్రీ సోదరి అలియాను న్యూయార్క్ పోలీసులు అరెస్టు చేశారు. గత నెల మాజీ బాయ్‌ఫ్రెండ్, అతడి స్నేహితురాలిని అలియా సజీవ దహనం చేసినట్లు ఆరోపణలున్నాయి. ఈ కేసులో ఆమెను పోలీసులు అరెస్ట్ చేశారు. న్యూయార్క్‌లో ఉంటున్న అలియా ఫక్రీ కొంతకాలం పాటు ఎడ్వర్డ్ జాకోబ్ అనే యువకుడితో డేటింగ్‌లో ఉంది. పలు కారణాలతో ఏడాది క్రితం విడిపోయారు. అనంతరం జాకోబ్‌కు అనాస్టాసియా ఎటినీ అనే యువతితో పరిచయం ఏర్పడిరది. వీరిద్దరూ సన్నిహితంగా ఉంటున్నట్లు తెలుసుకున్న అలియా పలుమార్లు తన మాజీ బాయ్‌ఫ్రెండ్‌పై బెదిరించసాగింది. నవంబరు 2న జాకోబ్ ఆయన స్నేహితులు ఉంటున్న భవనం వద్దకు వెళ్లి ఆ ఇంటికి నిప్పంటించింది. దీన్ని గమనించిన స్థానికులు వారిని అప్రమత్తం చేశారు. అయితే అప్పటికే మంటల్లో చిక్కుకుని వారిద్దరూ ప్రాణాలు విడిచారు. ప్రత్యక్ష సాక్షుల రిపోర్ట్‌తో కేసు నమోదు చేసుకున్న పోలీసులు తాజాగా అలియా ఫక్రీని అరెస్టు చేశారు. ఈ కేసులో ఆమె దోషిగా తేలితే జీవిత ఖైదు పడే అవకాశాలున్నాయి. ప్రస్తుతం ఆమెను రిమాండ్‌కు తరలించారు. తదుపరి విచారణను డిసెంబర్ 9వ తేదీకి వాయిదా వేశారు. సోదరి అరెస్టుపై నర్గీస్ ఫక్రీ నుంచి ఎలాంటి స్పందన లేదు.




# వీరమల్లులో పవన్ బిజీబిజీ

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ అభిమానులకు ఇచ్చిన మాట ప్రకారం ఓ వైపు ఏపీ డిప్యూటీ సీఎంగా విధులు నిర్వర్తిస్తూనే.. మరోవైపు సినిమాల షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నాడు. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి జ్యోతి కృష్ణ డైరెక్షన్‌లో వస్తున్న పీరియాడిక్ డ్రామా హరి హర వీరమల్లు. రాజకీయపరమైన బిజీ షెడ్యూల్ మధ్య లాంగ్ టైం పెండిరగ్ వర్క్ కోసం కొన్ని గంటలు.. అంటూ సోషల్ మీడియా ద్వారా ఫొటోషూట్‌లో పాల్గొన్న విషయాన్ని షేర్ చేశాడు పవన్ కల్యాణ్. ఇప్పటిదాకా చేసిన వాటి కంటే ఈ ఫొటోషూట్ చాలా ప్రత్యేకం. ఎందుకంటే తాజా షూట్ కోసం భారతీయ తొలి పొటోమెట్రిక్ 3 డీ స్కానింగ్ టెక్నాలజీ వినియోగించారు. షూట్‌కు ముందు ఓ సెల్ఫీ కూడా దిగాడు పవన్ కల్యాణ్. రౌండప్ చేసిన లైట్లు, కెమెరాల మధ్య మీసం మెలేస్తున్న హరిహరవీరమల్లు విజువల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. పవన్ కల్యాణ్ త్వరలోనే కొత్త షెడ్యూల్‌లో పాల్గొనబోతున్నాడు. ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అరుణ్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్.

# పుష్ప-3 కూడా ఉందా..?




పాన్ ఇండియా మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేసిన తెలుగు ప్రాజెక్టుల్లో టాప్‌లో ఉంటుంది అల్లు అర్జున్ నటించిన పుష్ప . ఈ చిత్రం సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో ఫ్రాంఛైజీగా వస్తోందగా.. ఇప్పటికే పుష్ప ది రైజ్ బాక్సాఫీస్ వద్ద రికార్డుల మోత మోగించింది. తాజాగా పుష్ప 2 ది రూల్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

ఇదిలా ఉంటే సీక్వెల్ విడుదలకు ముందే పుష్ప 3పై ఇప్పటికే నెట్టింట వార్తలు రౌండప్ చేస్తున్న విషయం తెలిసిందే. మీరు మీ హీరోను నాకోసం ఇంకో మూడేళ్లు ఇవ్వగలిగే అవకాశముందా..? అని అడగండి. ఉందంటే ఆ తర్వాత పుష్ప 3 చేస్తానంటూ ఇప్పటికే ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కామెంట్స్ చేశాడు సుకుమార్. ఇదిలా ఉంటే ఎవరూ ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చింది బన్నీ టీం. త్రీక్వెల్ పుష్ప 3 ది ర్యాంపేజ్ టైటిల్‌తో రాబోతుంది. మ్యూజిక్ సిట్టింగ్స్ స్టూడియోలో సుకుమార్ టీం బ్యాక్ డ్రాప్‌లో స్క్రీన్‌పై టైటిల్ లుక్ ఉన్న ఫొటోను షేర్ చేశారు. సీక్వెల్ ఎండిరగ్‌లో పుష్ప 3 టీజర్ కూడా ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్.

### పుష్ప`2 టికెట్ పెంపునకు ఏపీ ప్రభుత్వం అనుమతి

ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం టికెట్ ధరలను పెంచగా అదేబాటలో ఏపీ ప్రభుత్వం కూడా పుష్ప–2కు ధరల పెంపునకు అనుమతిచ్చింది. డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటలకు బెనిఫిట్ షోతో పాటు, అర్ధరాత్రి 1 గంట షోలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రెండు బెనిఫిట్ షోలకుగాను ఏపీ వ్యాప్తంగా ఉన్న సింగిల్ స్క్రీన్, మల్టీప్లెక్స్‌లలో ఏదైనా సరే టికెట్ ధర రూ. 800గా నిర్ణయించింది. ఈ ధరకు జీఎస్టీ అధనంగా ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.





# శివాజీగా కాంతార హీరో రిషబ్‌శెట్టి

కాంతార సినిమాతో కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు హీరో రిషబ్ శెట్టి . ఈ స్టార్ యాక్టర్ ఇప్పటికే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో జై హనుమాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో క్రేజీ బయోపిక్‌తో అందరినీ సర్‌ప్రైజ్ చేస్తున్నాడు. రిషబ్ శెట్టి నటిస్తోన్న బయోపిక్ శివాజీ మహారాజ్. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఖడ్గం చేత బట్టిన శివాజీ మహారాజ్‌గా వీరత్వం ఉట్టిపడే లుక్‌లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు రిషబ్ శెట్టి. లెజెండరీ మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత కథ నేపథ్యంలో హిస్టారికల్ డ్రామాగా రాబోతున్న ఈ మూవీని సందీప్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నాడు. అంతేకాదు ఈ చిత్రాన్ని 2027 జనవరి 1న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఇది సినిమా కంటే ఎక్కువగా ఉండబోతుంది. అపారమైన అసమానతలను అధిగమించి.. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి శాశ్వతమైన వారసత్వాన్ని సృష్టించిన యోధుడికి నివాళిగా వస్తోందని మేకర్స్ తెలియజేశారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుంది.




# ఏముద్ధరించారని సంబురాలు..

- ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకా..
- రూ.46వేల కోట్లు అప్పులు తెచ్చినందుకా..
- 6 గ్యారెంటీలు..66 మోసాలు చేశారనా
- మంత్రి ఉన్నా అభివృద్ధి శూన్యం
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్
- కాంగ్రెస్ ఏడాది పాలనపై ఛార్జ్ షీట్ విడుదల

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఆరు గ్యారెంటీలు..420 హామీలిచ్చి ఏ ఒక్కటి అమలు చేయకుండా ఏడాది కాలం వెల్లదీసి సంబురాలంటూ గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆరోపించారు. వరంగల్ లోని రత్న హోటల్ లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఏడాది పాలనపై వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు చార్జ్ షీట్ రిలీజ్ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో గంట రవికుమార్ మాట్లాడుతూ.. ఏడాదిలో ఏం సాధించారని కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేసుకుంటున్నారో ప్రజలకు చెప్పాలన్నారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ.. వేడుకలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. ఓటు వేసి గెలిపించిన ప్రజలను పాలకులు పూర్తిగా విస్మరించారన్నారు. ఎన్నికల్లో గెలుపు తప్ప మరో ఆలోచన లేకుండా నోటికొచ్చిన హామీలిచ్చి వాటిని నెరవేర్చలేక నేడు కుంటిసాకులు చెబుతున్నారని మండిపడ్డారు. రూ.46వేల కోట్ల అప్పులు చేసి సంబురాలు చేసుకోవడానికి సిగ్గుపడాలంటూ ధ్వజమెత్తారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం అంటూ లక్ష 40వేల కోట్లు దుర్వినియోగం చేస్తే.. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ అంటూ వేల కోట్ల దుర్వినియోగానికి తెరలేపారని ఆరోపించారు. రాష్ట్ర అర్థిక స్థితిగతులపై అవగాహన లేకుండా ఇష్టారాజ్యంగా హామీలిచ్చారని, 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని ఏడాదైనా చేయకుండా.. తామేదో చేసినట్లు సంబురాలంటూ మళ్లీ డబ్బులు వృథా చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను ఉద్ధరిస్తామని హామీలు గుప్పించి ఏడాదైనా ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేకపోయిందని గంట రవి ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పి నేటికీ ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ఇక యువతులకు స్కూటీలు ఇస్తామని ఆశ చూపి ఓట్లు దండుకొని ఇప్పుడు ఆ మాట గుర్తు లేనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. రూ.500 గ్యాస్ ఇస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ఎంతమందికి వర్తింప చేస్తుందో చెప్పాలన్నారు. ఉచిత కరెంటు, గ్యాస్ కోసం ఆడబిడ్డలు ఎంపీడీఓ కార్యాలయాల చుట్టూ చక్కర్లు కొడుతున్నారని చెప్పారు. ఇక నిరుద్యోగ యువత కోసం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి.. మోసం చేశారన్నారు. గతంలో కేసీఆర్ సైతం యువతను మోసం చేశాడని, ఇప్పుడు కాంగ్రెస్ సైతం అదే కోవాలోకి చేరిందన్నారు. వరంగల్ జిల్లా పాదయాత్ర ప్రముఖ్ రత్నం సతీష్ షా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్, అరూరి రమేశ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, జిల్లా సహ ప్రముఖ్ జలగం రంజిత్, అసెంబ్లీ ప్రముఖ్ బన్న ప్రభాకర్, టాబేటి వెంకట్, నర్సంపేట ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, రాణా ప్రతాప్ రెడ్డి, వరంగల్, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూమి లేకుండానే పట్టా

- ములుగు కలెక్టరేట్ లో ఇష్టారాజ్యం
- మూడు సంవత్సరాలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న బాధితుడు




**వరంగల్ వాయిస్, ములుగు :** ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇష్టారాజ్యం కొనసాగుతోంది. భూమి లేకుండానే పట్టా చేస్తూ తమ ప్రత్యేకతను చాటుకొంటున్నారు. వివరాల్లోకి వెళితే ములుగు జిల్లా కేంద్రంలో సర్వేనెంబర్ 1208 గల భూమిలో పూర్తి ఆర్ఎస్సార్ విస్తీర్ణం 2.32 ఎకరాల భూమి ఉండగా 3.14 ఎకరాలకు పట్టా పాస్ బుక్కులు జారీ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. అయితే కంచే చేను వేసినట్లుగా రెవెన్యూ అధికారులే తమ చేతి వాటం ప్రదర్శించినట్లు సమాచారం. అయితే ఒక రాజకీయ నాయకుడి ఒత్తిడితోనే భూమి లేకున్నా అధికారులు అదనంగా 32 గంటలకు పట్టా పాస్ బుక్కులు జారీ చేసినట్లు తెలిసింది. అయితే అక్కడ భూమి లేకున్నా పట్టా జారీ చేయడంతో అసలు భూమి యజమాని లబోదిబో మంటున్నారు. ఈ విషయమై గత మూడు సంవత్సరాలుగా పలుమార్లు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారే కరువయ్యారు. భూమి లేకుండానే 32 గంటలకు ధరణిలో ముటేషన్ చేసి పట్టా పాస్ బుక్ ఇవ్వడం వివాదాస్పదంగా మారింది.

## మూడు సంవత్సరాలుగా నిరాశే..

భూమి లేకున్నా పట్టా చేయడంపై బాధితుడు సయ్యద్ సర్దార్ పాషా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై గత మూడు సంవత్సరాలుగా గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసినా పట్టించుకునేవారే కరువయ్యారని ఆరోపించారు. ములుగు జిల్లా కేంద్రంలో సర్వే నంబర్ 1208 భూమిలో 32 గుంటలు ఎలాంటి పత్రాలు లేకుండానే ఓ రాజకీయ నాయకుడికి పట్టా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా పట్టా చేసేందుకు ఒక్కో గుంటకు ఒక లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ.32 లక్షలను అక్రమ మార్గంలో సంపాదించారన్నారు. అందుకే ఎన్ని సార్లు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



# పరిశుభ్రత పాటించండి

- పార్కింగ్ క్రమ పద్ధతిలో ఏర్పాటు చేయాలి
- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తనిఖీ చేశారు. కార్యాలయాన్ని మొత్తం కలియ తిరుగుతూ సిబ్బందితో మాట్లాడారు. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది వివరాలతో పాటు వారు ఏ ఏ విధులు నిర్వర్తిస్తున్నారంటూ అడిగి తెలుసుకున్నారు. భద్రపరిచిన రికార్డులు, వీడియో కాన్ఫరెన్స్, రిజిస్ట్రేషన్ గదులను పరిశీలించారు. రికార్డులను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. రిజిస్ట్రేషన్, ధరణి ప్రక్రియ సక్రమంగా జరపాలన్నారు. అనంతరం కార్యాలయం ఆవరణలో ఉన్న ఆదార్ కేంద్రాన్ని పరిశీలించారు. వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చిన ప్రజలను నేరుగా కలిసిన కలెక్టర్, మండల కార్యాలయం సిబ్బంది పనితీరు గురించి ఆరా తీశారు. ఎన్నో సంవత్సరాలుగా ఉన్న చెట్ల వివరాలను తెలుసుకున్నారు. ఆఫీసులోకి వచ్చే ప్రజల వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ జరిగేలా చూడాలని, అలాగే కార్యాలయం చుట్టూ ఉన్న చెత్త చెదారం తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఎండీ ఇక్బాల్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సుమన్, ఏఎస్ఓ వెంకన్న, ఆర్ఐలు కృష్ణమూర్తి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# కారులో మృతదేహం

## సంచలనంగా మారిన ఘటన

**వరంగల్ వాయిస్, క్రైం :** విశ్రాంత బ్యాంకు ఉద్యోగి హనుమకొండలోని రాఘవేంద్ర కాలనీకి చెందిన ఎలిగేటి రాజా మోహన్ (60) పే అతి కిరాతకంగా హత్య చేసి మృతదేహాన్ని కారులోనే వదిలి వెళ్లిన సంఘటన మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. నగరంలోని రంగంపేటలో పార్కింగ్ చేసి ఉన్న కారులో కాళ్లు చేతులు కట్టేసి ఉన్న మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. క్లూస్ టీం రప్పించి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. అయితే ఎక్కడో హత్య చేసి కారులో రంగంపేటకు తరలించి ఇక్కడే వదిలి వెళ్లినట్లు తెలుస్తోంది.



# ఘనంగా పడిపూజ

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 29వ డివిజన్ పాపయ్య పేట చమన్ శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం శివ పంచాయతన క్షేత్రం ఎదుట శబరిమల అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం మాదిరిగానే మంగళవారం గురుస్వామి శ్రీరాముల సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుంటి భద్రయ్య గుడి ఆలయ పూజారి గక్కిరేణి కృష్ణమూర్తి వేద పండితులు వడ్లకొండ శివకుమార్ శర్మచే పడిపూజ, గురుస్వామి అయ్యగారు పవన్ కుమార్ ఆరాధ్యచే అభిషేక అర్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదా మురళి, వాడిక సతీష్, కన్న, మడిపెల్లి సతీష్, మిట్టపల్లి స్వామి, కానుకుర్తి ఉపేందర్, దుబ్యాల కృష్ణ, గోల్డ్ రమేష్, గౌడ మల్లేశం, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు. పడిపూజ అనంతరం అన్న ప్రసాద వితరణ అయ్యప్పలు, సివిల్ స్వాములు అందరికీ పంపిణీ చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE. EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com